దాసరి
# ఉదయం
https://epaper.udayamdaily.com
తెలుగు దినపత్రిక

సంపుటి : 13 | సంచిక : 56 | గురువారం, 07 నవంబర్, 2024 | జగిత్యాల | ఎడిటర్ - మొహమ్మద్ ఇమ్రాన్ | వెల : రూ. 1.00 | పేజీలు : 04


## సర్టిఫికెట్లలో పేరు మార్పునకు సర్కారు అంగీకారం



ఉదయం జగిత్యాల నవంబర్ 5:

చిన్న వయసులో పెట్టిన పేర్లు ఆధునికంగా లేవని భావించి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా పేరు మార్చుకున్న వారికి హైకోర్టులో ఊరట లభించిందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు.మార్చుకున్న పేర్ల తో కొత్తగా ధ్రువపత్రాలు జారీ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు.పేర్లు మార్చుకున్నప్పటికీ ఎస్.ఎస్.సీ,ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లలో పాత పేర్లు మార్చి కొత్త పేర్లు మార్చి కొత్తగా సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని నిషేధిస్తూ జారీ అయిన జీ ఓ.నెంబర్.1263 ని సవాలు చేస్తూ వి.మధుసూదన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేస్తూ ఆ జీవో లోని సెక్షన్ (సి)రూల్1,2,3 లను కొట్టేయాలని కోరారు.దీనిపై చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే,జస్టిస్ జే.శ్రీనివాస్ రావుల ధర్మాసనం విచారణ చేపట్టింది.చట్టబద్ధంగా పేరు మార్చుకున్న తర్వాత కొత్త సర్టిఫికెట్లు జారీ చేయడానికి ఇబ్బంది ఏమిటని రాష్ట్ర ప్రభుత్వంను హైకోర్టు ప్రశ్నించింది.ఈ సందర్భంగా 'జిగ్యా యాదవ్ వర్సెస్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఉదాహరించింది.రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది ఎస్.రాహుల్ రెడ్డి సమాధానం ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పునకు కట్టుబడి ఉంటామని తెలిపారు.నిబంధనల ప్రకారం పాత పేరు మార్చి కొత్త సర్టిఫికెట్లు అందజేస్తామని హైకోర్టుకు నివేదించారని పాత పేరు మార్చుకున్న వారి సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ వివరించారు.

## బ్యాంకు గ్యారంటీ ఆధారంగా మిల్లర్లకు ధాన్యం కేటాయింపు

-రైస్ మిల్లర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
-కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్



ఉదయం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 6

రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం ప్రకారం తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి.కర్ణన్ అన్నారు. మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వరి ధాన్యం మిల్లింగ్ పై సివిల్ సప్లై అధికారులు, వరి ధాన్యం కొనుగోలు ఏజెన్సీల అధికారులు, రైస్ మిల్లర్లతో జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి.కర్ణన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయిస్తామని అన్నారు. వడ్లను తప్ప, తాలు, తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలన్నారు. రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం ప్రకారం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుభ్రం చేయకుండా కొనుగోలు చేయవద్దని ఆదేశాలు జారీ చేశామని, మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద కోతలు విధించాలని ప్రయత్నిస్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్ మిల్లర్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, సివిల్ సప్లై డీఎం రజనీకాంత్, డీఎస్ఓ నర్సింగ రావు, డీసీఓ రామానుజాచారి, అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా బాధ్యులు, పాల్గొన్నారు.

## వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ జరుపాలి.

- సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్.



ఉదయం జగిత్యాల నవంబర్ 6 :

రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడ్డా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో వృద్ధుల ఆత్మహత్యలు-పిల్లల వేధింపులు, అభద్రత,నివారణ అన్న అంశముపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లాలోని జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో చాట్లపల్లి గంగారాం అనే వృద్ధుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై విచారణ జరపాలని పోలీసులను కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఆత్మహత్యల వంటి భాదాకర నిర్ణయం తీసుకొని తమ జీవితానికి ముగింపు కోరుతున్న వారిలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో వారి పోషణను కొందరు కొడుకులు,కొడళ్లు,కూతుర్లు పట్టించుకోక పోవడం , వయోవృద్ధులైన తల్లిదండ్రులను హింసకు గురిచేయడం, బలవంతంగా వారి ఆస్తులను తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, వంటి విపరీత ధోరణులు కన్పిస్తున్నాయన్నారు.పలువురు నిరాదరణకు గురైన వయోవృద్ధులు తమ అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారని,కౌన్సెలింగ్ చేస్తే కొందరు ఆదరిస్తున్నారని,మరి కొందరు వినక పోతే జిల్లాలోని జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్ల ఆర్డీవోల వద్దకు వారిని తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. .ఆర్థిక,ఆరోగ్య సమస్యల ఒత్తిళ్లతో వృద్ధులు తీరని అభద్రతకు గురవుతున్నారని ,నివారించడానికి వారిని ఆదరిస్తూ జాగ్రత్తగా చూసుకోవడం వారి కొడుకులు,కొడళ్లకు,కూతుర్లకు, వారి పిల్లలతో సహా అందరి పవిత్ర కర్తవ్యమన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి బలమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం అత్యవసరమని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ల దృష్టికి తీసుకు పోయామన్నారు. వారు సానుకూలంగా స్పందించారన్నారు .కేంద్రప్రభుత్వం 2019 లో పెట్టిన వయోవృద్ధుల సంరక్షణ చట్టంలో ప్రయోజకర సవరణలను రాజకీయాల కతీతంగా వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదానికి అన్ని పార్టీలు కృషి చేయాలన్నారు. వృద్దాప్య జనాభా నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి ఆరోగ్య వ్యవస్థకు కొత్త రూపమివ్వాల్సిన అవసరం ఉందని,సీనియర్ సిటిజన్స్ కు బ్యాంకులు,ప్రభుత్వ కార్యాలయాలు,పోలీస్ స్టేషన్లలో,రవాణా వ్యవస్థల వద్ద ఎక్కువ కాలం నిలబెట్టి ఉంచడం మన దేశ నాగరిక విలువలకు వ్యతిరేకమని ,వారికి సహకారాలు అందించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారనే విషయాన్ని గుర్తుచేశారు.ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,బొల్లం విజయ్,ఎం.డి.యాకుబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కొయ్యడ సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది పి.సతీష్ రాజ్,మానాల కిషన్,సింగం గంగాదర్, నారాయణ, భూమయ్య,నక్క ఇంద్రయ్య, కండ్లే గంగాదర్,దుబ్బేశం,సయ్యద్ యూసుఫ్,ఎం.డి.ఎక్బాల్, జాఫర్,కాలగిరి గంగారెడ్డి,కన్నాపురం సుధాకర్,సంజీవ రావు, పబ్బా శివానందం, రాజ్ మోహన్,లక్ష్మీ నారాయణ,ఎం.డి సైఫోద్దీన్ ,హరి ప్రసాద్ యాదవ్,ఉప్పుగల్ల మురళి, మహిళా ప్రతినిధులు శ్రీ మంజరి, జలజ, పద్మ,లక్ష్మీ,జిల్లా,డివిజన్,వివిధ మండలాల సీనియర్ సిటిజన్స్ ,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు.

→ కాసుల కక్కుర్తి..ఒక్కో పోస్టుకు రూ.2 లక్షలు..!

→ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాలపై అవినీతి ఆరోపణలు...





ఉదయం ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 6 :

జగిత్యాల మున్సిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగాయంటూ మున్సిపల్ కౌన్సిలర్లు ,వైస్ చైర్మన్ తో కలిసి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)కు ఫిర్యాదు చేయడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల మున్సిపాలిటీలో ఒప్పంద పారిశుద్ధ్య కార్మికుల పోస్టులు 15 వరకు వివిధ కారణాలతో ఖాళీ కాగా,అందులో 3 పోస్టులను మున్సిపల్ కౌన్సిల్ ఆమోదంతో గత జులై లో నియమించారు. అయితే మిగిలిన 12 పోస్టుల్లో పారిశుద్ధ్య కార్మికులను 3 నెలల కిందట నిబంధనలకు విరుద్ధంగా నియమించారు.ఒప్పంద కార్మికుల పోస్టులు భర్తీ చేయాలంటే మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం లేక కలెక్టర్ అప్రువల్ ఉండాలి. ఇవేమీ లేకుండా కాసులకు కక్కుర్తి పడి తమకు అనుకూలంగా ఉన్న వారిని కార్మికులుగా నియమించారు. ఈ విషయంలో పాలకవర్గంలో తీవ్ర విబేధాలు తలెత్తాయి.ఈ నియామకాలు నిలిపి వేయాలంటూ ఇటీవల పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపణలున్నాయి. దీంతో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు ,వైస్ చైర్మన్ తో సహా ఈ నెల 4 న అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) కు ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా నియమించిన కార్మికుల ను తొలగించలేదు కానీ వారి వేతనాలు నిలిపి వేసినట్లు తెలిసింది.

**అక్రమ నియామకాల తీరు ఇలా..**

నిబంధనలకు విరుద్ధంగా చేసిన నియామకాల ఫైలును గత కమిషనర్ పక్కన పెట్టినా నియమించడం వెనుక కాసుల కక్కుర్తి ప్రధాన పాత్ర వహించినట్లు సమాచారం. ఒక్కో పోస్టుకు కొందరు రూ.2 లక్షల వరకు వసూలు చేసి నియమించడం జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒప్పంద పారిశుద్ధ్య కార్మికుల నియామకలు, వేతనాల చెల్లింపు తదితర పనులన్నీ పట్టణ సమాఖ్య ద్వారా నిర్వహించాలి.కానీ ఆ సమాఖ్య వారికే ఎలాంటి సమాచారం లేక పోవడం గమనార్హం. మున్సిపాలిటీలో 12 మంది పారిశుద్ధ్య కార్మికుల నియామకం పై తమకు ఎలాంటి సమాచారం లేదని పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు నాగలక్ష్మి స్పష్టం చేశారు.అయితే మున్సిపల్ రికార్డులలో మాత్రం పట్టణ సమాఖ్య ద్వారానే 12 మంది ఒప్పందకార్మికులను నియమించినట్లు పేర్కొన్నారు.

**మున్సిపల్ కౌన్సిలర్ల పలు ఆరోపణలు....**

ప్రతి నెల డీజిల్ ఖర్చులు రూ.8 లక్షలు ఖర్చు చేయగా గత 6 నెలల నుండి10 లక్షల పైన ఖర్చు జరిగిందని,ఇట్టి డీజిల్ ఖర్చులపై విచారణ జరిపించి సంబంధించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) కు ఇచ్చిన ఫిర్యాదులో కౌన్సిలర్లు ,వైస్ చైర్మన్ లు కోరారు.

**రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ లో పెరిగిన అవినీతి....**

మునిసిపల్ లోని రెవెన్యూ విభాగంలో మోటేషన్లో పెద్ద ఎత్తున్న డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ అయినా తర్వత చేయవలసిన మోటేశన్లు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చేసిన మున్సిపల్ రికారుల్లో మార్పులు చేయడానికి పలువురి ద్వారా పెద్ద ఎత్తున్న డబ్బులు తీసుకొని చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిదంగా కొన్ని ప్రాపర్టీలు పార్టేషన్, రిలీజ్ డిడ్ ల విషయంలో కుడా మున్సిపల్ రెవెన్యూ విభాగంలో మార్చవల్సి ఉంటుంది. ఈ మోటేషన్ల విషయంలో కుడా పెద్ద ఎత్తున్న డబ్బులు తీసుకొని చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పాత రిజిస్ట్రేషన్లు ఆయు మోటేషన్ జరుగని వాటికి మున్సిపల్ పేరుతో డబ్బులు తీసుకొని .1 శాతం కట్టి మిగితా డబ్బులు దళారులు, రెవెన్యూ విభాగంలో సిబ్బంది పంచుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాల, సెట్ బ్యాక్ లేని వాటి గురించి ఫిర్యాదులు వస్తున్న టౌన్ ప్లానింగ్ అధికార్లు పెద్ద ఎత్తున్న దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పలు సందర్భాల్లో న్యాయ స్థానాల ద్వారా వచ్చిన వాటిని కూడా పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి.

-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



ఉదయం విలేకరి, ధర్మపురి, నవంబర్ 6 :

సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం మున్సిపల్ కార్యలయం ఆవరణలోసమగ్ర కుటుంబ సర్వే ను జెండా ఊపి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారు ఎంత మంది ఉన్నారు, ఎంత మందికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి,ఇంకా ఎంత మందికి అందాల్సి ఉంది అన్న తదితర విషయాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహిస్తుందని, సర్వేలో ఒక కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరించడం జరుగుతుందనీ,దాని వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం ఉంటుందనీ,అధికారులు కూడా ప్రజలనుండి కచ్చితమైన వివరాలను సేకరించాలని,ప్రజలు కూడా అధికారులకు సహకరించి వివరాలు వారికి ఇవ్వాల్సి ఉంటుందనీ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇంధరపు రామన్న, తహశీల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, కౌన్సిలర్ లు సంఘనబట్ల సంతోషి,జక్కు పద్మ,బండారు అశోక్, అయ్యోరి వేణు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,చిలుముల లక్ష్మణ్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

-ఇంచార్జి కమిషనర్ ఆర్వీ కర్ణన్.



ఉదయం విలేకరి, మల్యాల, నవంబర్ 6:

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో పల్లె దవాఖానను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ఇన్చార్జి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంలో సిబ్బందితో మాట్లాడుతూ గ్రామస్తులకు అందిస్తున్న వైద్య సేవలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసిని చెక్ చేసి మందుల యొక్క వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన మందులు సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధు సుధన్, డిఎంఓ, డిఆర్డిఓ రఘు వరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

-నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్న అధికార యంత్రాంగం
-తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా అధ్యక్షులు గంగారాం డిమాండ్



ఉదయంజగిత్యాల ప్రతినిధి

జగిత్యాలలో కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల ఆగడాలకు అడ్డే లేకుండా పోయిందని, గంటల్లో వేయిల్లలకొద్దీ బిల్లుల రూపంలో అమాయకుల రక్తం తాగుతున్నారని నేషనల్ ఉమెన్స్ రైట్స్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారం ఆరోపించారు. బుధవారం జగిత్యాల లో పాత్రికేయలతో మాట్లాడుతూ గత 15 రోజులుగా ప్రైవేట్ ఆస్పత్రిలో పై చర్యలు తీసుకోవాలని అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్లో చేస్తున్న 11 అంశాలపై కూడిన వినతి పత్రం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర మెడికల్ బోర్డు నిమ్స్ వారు నిర్ణయించిన రేట్లు కాకుండా నచ్చిన రేట్లలో బిల్లులు వేస్తూ అమాయకులను దగా చేస్తున్న హాస్పిటలపై తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా మెడికల్ సూపర్డెంట్, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్, స్పందించి అధిక మొత్తంలో బిల్లులు గుంజుతున్న హాస్పిటల్ లపై చర్యలు తీసుకోవాలని గంగారాం డిమాండ్ చేశారు. హాస్పిటల్స్ ల్యాబ్స్ లో అనుమతి పత్రం ఒకరిది చేసేవారు మరొకరు అవగాహన లేని వారితో పరీక్షలు చేయించి రిపోర్ట్స్ తారుమారు అవకాశం ఉందని తీసుకొని ఇలాంటి హాస్పిటల్ పై చర్యలు తీసుకొని ఎడల యెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చెయ్యడానికి కూడా వెనకాడబోమని గంగారాం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలగందుల రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, నియోజకవర్గ ఇన్చార్జి సంగెపు ముత్తు, మండల అధ్యక్షులు బాలే వరుణ్ కుమార్, జిల్లా ఇన్చార్జి నక్క రమేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ సాతారం పద్మ, జిల్లా కన్వీనర్ వరి కోట శైలజ , సభ్యులు చొప్పదండి చంద్రయ్య సతీష్ గడుగు విజయ్, సభ్యులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

ఉదయం విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (06)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి గారి తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, రెబ్బస్ శాంతి తల్లి గారు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, ఇటీవలే మృతిచెందగా సంపంగి నాగదీప్ అనే బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనతరం తిమ్మాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు తండ్రాల వెంకటేష్ తండ్రి ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను. నీరటి నరేష్ తల్లి ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి , జెడి సుమన్ , బీఈఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి లో ఇబ్రహీంపట్నం కరాటే విద్యార్థి విశ్వంత్ ప్రతిభ




ఉదయం విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్( 06)

జె.కె.ఎ ఇండియా షోటోఖాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల నుండి జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ పరీక్షకు ఎంపికైన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రానికి చెందిన కరాటే విద్యార్థి విశ్వంత్ కి మంగళవారం జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రధాన శిక్షకులు, ప్రధాన పరీక్షా నిర్వకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో నిర్వహించినా బ్లాక్ బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థి ఎ. విశ్వాంత్ కు బ్లాక్ బెల్ట్, ప్రశంసా పత్రాన్ని జపాన్ బ్రౌన్ బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు వి. హారిప్రిత్, ఎ హృషికేష్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ ప్రశంసా పత్రాలు, బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ , జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్, పవణ్ కళ్యాణ్,విశ్వంత్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేల చూసుకోవాలి

-ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్



ఉదయం విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (06)

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇక్కట్లు కలగకుండా అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ ప్రసాద్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండీ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్సకిట్టు, రైతుల కోసం త్రాగునీరు, రైతులు విశ్రాంతి తీసుకునేందుకు కుర్చీలు ఏర్పాటు, రైతులు ధాన్యం తలవకుండా ఉండేందుకు తాళిపన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని, రైతులు తెచ్చిన ధాన్యం ప్రభుత్వం ఆదేశించిన విధంగా తేమశాతం పరిశీలించి వెంటనే తూకం వేసి పంపించాలన్నారు. రైతులకు ఎలాంటి ఉ ఇక్కట్లు కలగకుండా నిర్వాహకులు చూసుకోవాలని తాహసిల్దార్ ఆదేశించారు.

# ప్రాథమిక పాఠశాలల తనిఖీ చేసిన ఎంఈఓ



ఉదయం విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (06)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా ప్రాథమికొన్నత పాఠశాల ను బుధవారం ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాల ఆవరణము పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను, వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం మొట్టమొదటిసారిగా వచ్చిన ఎంఈఓ మధును నాయకులు దేశెట్టి జీవన్ ,ప్రధానోపాధ్యాయుడు రమేష్ ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఇంటికి తప్పకుండా స్టిక్కరింగ్ చేయాలి

-ఎన్యూమురేటర్లకు గ్రామాల ప్రజలు సహకరించాలి
-ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్



ఉదయం విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (06)

ప్రతి ఇంటికి తప్పకుండా స్టిక్కరింగ్ చేయాలని,ఎన్యూమురేటర్లకు గ్రామాల ప్రజలు సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్ పెర్కొన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఇబ్రహింపట్నం మండలం లోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించలన్నారు. తహశీల్దార్ ప్రసాద్ బుధవారం ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండీ, కోమటీకొండాపుర్, వేములకుర్తి ,బర్దిపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో సమగ్ర కుటుంబ సర్వే పనితీరును పరిశీలించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కులగణనలో భాగంగా మండలంలో మూడు రోజులపాటు ఇళ్లకు స్టిక్కరింగ్ చేయనున్నారన్నారు. సమగ్ర కుటుంబ సర్వే కొరకు ఎన్యూమురేటర్లకు ఇలాంటి జిరాఫీ ఇవ్వవలసిన పనిలేదని వారు అడిగే 75 ప్రశ్నలకు సమాధానం తెలిపాలని, ఈ సర్వేలో కుటుంబం మొత్తం ఉ ఒడవలసిన పనిలేదని కుటుంబ యజమాని ఉంటే సరిపోతుంది అని ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి ఓ సూపర్వైజర్ ఉంటారని ఏమైనా సూచనలు ,సలహాలు తెలుసుకోవాలనుకుంటే వారిని సంప్రదించాలని తాహసిల్దార్ పేర్కొన్నారు.

# సమగ్ర కుటుంబసర్వే ప్రారంభం. గృహాలకు గుర్తింవు స్టిక్కర్లు.



ఉదయం విలేఖరి, వెల్గటూర్ నవంబర్ 6.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వే జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలోని అన్నిగ్రామాలలో బుధవారం ప్రారం భం అయ్యింది. మొదటగాసర్వేచేసే కుటుంబాల గుర్తింవుకోసం గృహేల కు ఎన్యూమరేటర్ లు స్టిక్కర్లు వేసి కార్యక్రమాన్నిప్రారంభించారు. గృహే ల గుర్తింవు పూర్తికాగానే కులగణన చేపట్టనున్నట్లుతెలిపారు. ప్రభత్వం చేపట్టిన ఈ సర్వేసక్రమంగా జరగా లంటే కుటుంబ యజమాని పూర్తి వివరాలు ఇవ్వవలసిఉంటుంది. వీరిచ్చిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అధికా రులు వెల్ల డించారు. కులం పేరు తప్పు చెబితే చట్టరీత్యా చర్యలుం టాయని తెలిపారు. ప్రస్తుతం వరి కోతలు ప్రారంభంకావడంతో రైతు కుటుంబాలు వ్యవసాయ క్షేత్రాల్లో పనులకోసం ఉదయాన్నే వెళతా రు. దీనివల్ల కుటుంబాల గుర్తింపు, సమగ్ర కులగణన వివరాలు సేకరిం చడంఉద్యోగులకు కొంత ఇబ్బంది గామారే పరిస్థితినెలకొంది. బుధవా రం వెల్గటూర్ మండలంలో 3739, ఎండపల్లి మండలంలో 2501సర్వే గృహాలకుస్టిక్కరింగ్ పూర్తయ్యింది. ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, తదితర సిబ్బంది నిర్వహిస్తున్న ఈసమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని తహసిల్దార్ శేఖర్, ఎంపీ ఓ శ్రీనివాస్, మండల విద్యాధికారి ప్రభాకర్ లు పర్యవే క్షించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు.

ఉదయం విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 6.



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కొత్తపల్లె స్టేజ్ వద్ద రాష్ట్ర రహదారిపై బుధవారం ఎదురుగా వస్తున్నకారు బైక్ ను ఢీకొట్టడంతో శ్రీపతి మహేష్ 35 అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఇతని కాలు పూర్తిగా విరిగింది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కొండా పూర్ గ్రామానికి చెందిన ఈయన వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామం అత్తవారింటికి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రుడిని అంబులెన్సు లో చికిత్స కోసం కరీంనగర్ తరలిం చారు. కారు లక్షెట్టిపేట కు చెందిన దిగా తెలిసింది.

# ఉపాధ్యాయుల ఔదార్యం. విద్యార్థులకు టి షర్ట్స్, ఐ డి కార్డులు అందజేత.




ఉదయం విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 6.

జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం పాతగూడూర్ గ్రామం లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఉ పాధ్యాయులు వారి స్వంత ఖర్చులు 27 వేలతో 90 టి షర్ట్స్, టై,బెల్ట్,ఐడి కార్డులను బుధవారం విద్యార్థులకు అందజేసి ఉదారత చాటుకున్నారు. వీరి ఉదారాతను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు చింతపండు శేఖర్ మరియు ఉపాధ్యాయులు మారం శ్రీనివాస్, కట్ల ఆంజనేయు లు, చోటేమియ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరిస్తా. విప్ అడ్లూరి.



ఉదయం విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 6.

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండ లం స్థంభంపల్లి( కోటిలింగాల)లోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకు ల పాఠశాల సమస్యలు పరిష్కరి స్తానని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరిలక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వంగురుకుల పాఠశాలలకు డైట్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచడంతో స్థంభంపల్లి గురుకుల పాఠశాలలోప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపెందుకు ఏర్పా టు చేసిన కార్యక్రమంలో అడ్లూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎస్సీ ఎస్టీ,బిసి మైనార్టీ గురుకులాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచినందుకు సీఎం రేవంతరెడ్డి, సంబంధిత శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యంచేస్తూ విద్యార్థుల గురించి పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చిన తర్వాత గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యం తో వారి కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచడం జరిగిందని, విద్యార్థులకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని విప్ అడ్లూరి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



ఉదయం విలేకరి, జగిత్యాల, నవంబర్ 6:

జగిత్యాల పట్టణంలో పురాతన పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి అక్షిత్ అండర్ 14 బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు చంద్రకళ తెలిపారు. బుధవారం విద్యార్థి అక్షితన్ను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ నెల 8 నుండి హైద్రాబాద్లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్. జిల్లా టీంకు అక్షిత్ కెప్టెన్ గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆనందావు, సూర్యప్రకాష్, పద్మ, విద్యాదేవి, సురేందర్, మల్లికార్జున్, అరుణ, సంజీవయ్య, సుమలత, వ్యాపారవేత్త అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి.

-జిల్లా ఇంచార్జి కమిషనర్ ఆర్.వి. కర్ణన్




ఉదయం ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 6 :

జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా ఇంచార్జి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్ళపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లతో కలసి రైస్మిల్లర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మిల్లర్ ప్రభుత్వానికి సహకరించాలని, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుంటూ మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు. వారంలోగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ట్యాగ్ చేస్తూ, దొడ్డు బియ్యం, అలాగే సన్న బియ్యం తక్కువగా ఉన్నప్పటికి జిల్లాలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఐకెపి సెంటర్లను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ అధికారులు సమన్వయంతో పని చేయాలని, సంచుల కొరత, ధాన్యాన్ని తరలించడానికి లారీల కొరత లేకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్.లత, డిఎస్వో, డిఎంవో, వ్యవసాయ శాఖ అధికారులు, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు, రైసెమిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జర్నలిస్టు నేత మామిడి సోమయ్య

- కొడగట్టు అంజన్నకు ప్రత్యేక పూజలు



ఉదయం జగిత్యాల: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య బుధవారం కుటుంబ సమేతంగా ప్రసిద్ధ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనంతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. జగిత్యాల జిల్లాకు చేరుకున్న టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను జిల్లా జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.

# పకడ్బందీగా ఇంటింటి సర్వేను పూర్తి చేయాలి

- కుటుంబ సభ్యుల వివరాలను పక్కాగా నమోదు చేయాలి
- కోరుట్ల ఆర్ డి ఓ., ఎల్. దివాకర్ రెడ్డి



ఉదయం ప్రతినిధి, కోరుట్ల ,నవంబర్,06,

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించడానికి సిబ్బంది కృషి చేయాలని, సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి ఎల్ జీవాకర్ రెడ్డి సూచించారు. బుధవారం కోరుట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండల గ్రామాలతో పాటు కోరుట్ల పట్టణం లోని పలు వార్డులలో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. సర్వేలో అనుమానాలు ఏమున్నా నివృత్తి చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. సర్వేలోని ప్రశ్నావళిలో స్టార్ గుర్తు ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం కోడ్ రూపంలో నమోదు చేయాల్సి ఉంటుందని, అందువల్ల పుస్తకంలో ఇచ్చిన అన్ని కోడ్ లను జాగ్రత్తగా చూసుకొని సర్వే చేపట్టాలని సూచించారు. సర్వే చేసిన నివేదికను ఏ రోజుకు ఆ రోజు సంబంధిత పట్టణంలోని అధికారులకు, మండల గ్రామాలలోని పంచాయతీ సెక్రటరీలకు అప్పగించాలని, అదేరోజు ఆన్లైన్ లో డేట నమోదు చేసి రిపోర్టులను జాగ్రత్తగా భద్ర పరచేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి సిబ్బందికి తన బ్లాక్ పరిధి ఎక్కడి నుండి ఎక్కడ వరకు ఉందో స్పష్టంగా తెలుసుకోవాలని అందుకుపి పట్టణంలోని అధికారు, పంచాయతీ సెక్రటరిలు, అధికారులు బాధ్యత తీసుకొని ఎన్యుమరేటర్లకు చూపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల తహసిల్దార్ ఇట్యాల కిషన్, కోరుట్ల ఎంపీడీవో వి. రామకృష్ణ, ఎం పి ఓ కృపాకర్, కమిషనర్,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి ఎల్లవేళలా కృషి చేస్తా

-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



ఉదయం ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 6:

జగిత్యాల పట్టణాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎల్లవేళలా కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 44వ వార్డులో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ, సిసి రోడ్డు పనులకు మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి చేసి తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని, జగిత్యాల జిల్లా కేంద్రంగా సత్వరంగా విస్తరిస్తుందని, జగిత్యాల పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలకు సహకరించాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్తు కోసం కుటుంబసర్వే దిక్సూచి లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఇంచార్జి కమిషనర్ చిరంజీవి, ఏఈ శరణీతేజ, నాయకులు ఆంజనేయులు, దుమాల రాజ్ కుమార్, రాజు, దాసు, రాము, శంకర్, గోపి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ట్రాఫిక్ ఎస్ఐ.



ఉదయం విలేకరి, జగిత్యాల, నవంబర్ 6:

జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐగా పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించిన మల్లేశం బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందించారు.

## అంగన్వాడీలో విహెచ్ఎస్ఎన్డి కార్యక్రమం.



**ఉదయం విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 6**
: మెట్ పల్లి పట్టణంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం విహెచ్ఎస్ఎన్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ ప్రతిభ పిల్లలు ఎత్తులు, బరువులు చూసి పలు సూచనలు అందించారు. అనంతరం గర్భిణీలకు, కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహనా కల్పించి కోడిగుడ్లు అందించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆయా పద్మ, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటింటి సర్వేను పూర్తి చేయాలి.

-కుటుంబ సభ్యుల వివరాలను పక్కాగా నమోదు చేయాలి.
-కోరుట్ల తహసిల్దార్ ఇట్యాల కిషన్



**ఉదయం విలేకరి, కోరుట్ల, నవంబర్ 6 :**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించడానికి సిబ్బంది కృషి చేయాలని, సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని కోరుట్ల తహసిల్దార్ ఇట్యాల కిషన్ సూచించారు. బుధవారం కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట, గుమ్లాపూర్ గ్రామాల్లో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. సర్వేలో అనుమానాలు ఏమున్నా నివృత్తి చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. సర్వేలోని ప్రశ్నావళిలో స్టార్ గుర్తు ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం కోడ్ రూపంలో నమోదు చేయాల్సి ఉంటుందని, అందువల్ల పుస్తకంలో ఇచ్చిన అన్ని కోడ్ లను జాగ్రత్తగా చూసుకొని సర్వే చేపట్టాలని సూచించారు. సర్వే చేసిన నివేదికను ఏ రోజుకు ఆ రోజు సంబంధిత పంచాయతీ సెక్రటరీలకు అప్పగించాలని, అదేరోజు ఆన్లైన్ లో డేటా నమోదు చేసి రిపోర్టులను జాగ్రత్తగా భద్రపరచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి సిబ్బందికి తన బ్లాక్ పరిధి ఎక్కడి నుండి ఎక్కడ వరకు ఉందో స్పష్టంగా తెలుసుకోవాలని అందుకు పంచాయతీ సెక్రటరీలు, అధికారులు బాధ్యత తీసుకొని ఎన్యుమరేటర్లకు చూపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంపీడీవో వి రామకృష్ణ, ఎంపిఓ కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం



**ఉదయం విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 6:**
రైతులు తమ పశువుల వ్యాధి నివారణకు టీకాలు వేయించి ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ మనీషా పటేల్ సూచించారు. బుధవారం మెట్ పల్లి మండల వేంపేట గ్రామంలో జాతీయ సేవ పథకంలో భాగంగా పశువైద్య,సంవర్ధక శాఖ మరియు పశువైద్య కళాశాల,పొలాస వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరంలో భాగంగా పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు.అనంతరం రైతులు తమ పశువులను రోగాల బారిన పడకుండా పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డా.అశోక్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.సురేష్,డా. ప్రియాంక వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా.యేల్లా గౌడ్,డా.రత్నాకర్ డా. ప్రజ్ఞ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 6 :**
పేదలకు వచ్చే బియ్యాన్ని వారి నుంచి తక్కువ ధరకు తీసుకొని అక్రమంగా ఎక్కువ ధరకు అమ్మడానికి ప్రయత్నించిన పిడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నిరంజన్ రెడ్డీ హెచ్చరించారు. బుధవారం మెట్ పల్లి మండలంలోని వెంపేట్ గ్రామ శివారులో నుంచి అక్రమంగా తరలిస్తున్న 20క్వింటాల పిడిఏస్ బియ్యాన్ని టిఎస్ 07 యుయాఫ్ 6840 గల ఆటో ను పాటు ఆర్మూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ రంజిత్ అనే వ్యక్తిని పట్టుకున్నట్లు తెలిపారు.ఈ మేరకు సీఐ నిరంజన్ రెడ్డీ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని కొని ఎక్కువ ధరకు మహారాష్ట్ర ప్రాంతంలో అమ్మడానికి తరలిస్తున్న ఆటో మరియు వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించి సీజ్ చేసిన ఆటోను వ్యక్తిని కోర్టుకు అప్పగించిగా అక్రమంగా రవాణా జరిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఏస్ఐ చిరంజీవి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ కరాటే మాస్టర్ అవార్డు ప్రధానం



**ఉదయం విలేకరి, మెట్ పల్లి , నవంబర్ 6:**
మెట్ పల్లి మండలంలోని బండలింగాపుర్ గ్రామనికి చెందిన కరాటే మాస్టర్ నవీన్ కు ఉత్తమ కరాటే మాస్టర్ అవార్డు దాక్కింది. బుధవారం జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో విద్యార్థులకూ కరాటే శిక్షణ ఇస్తూ ఉన్నత కరాటే విద్యనందిస్తున్నా బండలింగాపూర్ గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ నవీన్ కు రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ నవీన్ కు ఉత్తమ మాస్టర్ అవార్డు అందించి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్,పవన్ కల్యాణ్, విశ్వంత్ కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి.

-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



**ఉదయం విలేకరి, ధర్మపురి, నవంబర్ 6 :**
సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం మున్సిపల్ కార్యలయం ఆవరణలోసమగ్ర కుటుంబ సర్వే ను జెండా ఊపి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారు ఎంత మంది ఉన్నారు, ఎంత మందికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి,ఇంకా ఎంత మందికి అందాల్సి ఉంది అన్న తదితర విషయాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహిస్తుందని, సర్వేలో ఒక కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరించడం జరుగుతుందనీ,దాని వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం ఉంటుందనీ,అధికారులు కూడా ప్రజలనుండి కచ్చితమైన వివరాలను సేకరించాలని,ప్రజలు కూడా అధికారులకు సహకరించి వివరాలు వారికి ఇవ్వాల్సి ఉంటుందనీ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇంధరపు రామన్న, తహశీల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, కౌన్సిలర్ లు సంఘనబట్ల సంతోషి,జక్కు పద్మ,బండారు అశోక్, అయ్యోరి వేణు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,చిలుముల లక్ష్మణ్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం.



**ఉదయం విలేకరి, బీర్ పూర్, నవంబర్ 6 :**
బీర్ పూర్ మండలంలోని కొల్వాయి, నర్సింహులపల్లె గ్రామాల్లో ఐకెపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎంపీడీఓ లచ్చాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధ్యానాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిసి రమేష్ నాయక్, పుష్పలత, విఓఏ ఉదయ, నీరజ, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులపై సమీక్ష.



**ఉదయం విలేకరి, బీర్ పూర్, నవంబర్ 6:**
బీర్ పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ పనులపై టిఏ స్వప్న సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు చోట్ల పనులు గుర్తించి, ఊరకుంట సమీపంలో పనులు చేపట్టాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, సీనియర్ మెట్ అప్పాల జలేందర్, కృష్ణమూర్తి, రాజన్న, లచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు చేయాలి.

-రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.
-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ఉదయం ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 6**
ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు కూడా క్షేత్ర స్థాయికి వెళ్ళి దాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సందర్శించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ల విషయంపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత లతో కలసి లక్ష్మణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కటింగ్ పేరిట మిల్లర్లు ఎవరైనా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారి పైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోల్లు సాఫీగా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, గన్నిబ్యాగ్స్ కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ధాన్యం రవాణా విషయంలో లారీల కొరత లేకుండా చూడాలని, ప్యాడి ఎక్కువగా వచ్చే సెంటర్లో ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్లీనింగ్ మిషనరీ కానీ మ్యాచ్రు ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలని, ఐకెపి సెంటర్లలో హమాలీల ఇబ్బంది లేకుండా క్లీనింగ్ మిషన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. తాలు తప్ప తరుగు వంటివి క్లీనింగ్ అయిన తర్వాత రైతులకు తరుగు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రస్తుత సీజన్ ప్యాడ్ ని ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ అధికారులు సహకరించాలని ఆదేశించారు.



**చిన్నాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్..**
బుగ్గారం మండలం చిన్నాపూర్ లో ధర్మపురి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల జ్యోతి లక్ష్మణ్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్,చందయ్యపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, గట్టు గంగారాం, బుర్ర రమేష్, ధమ్మ లక్ష్మణ్, గజ్జెల జనార్దన్, గడ్డం నారాయణ, చల్ల తిరుపతి, శంకరయ్య, ఎమ్మార్వో మాజిద్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపిఓ అఫ్జల్, సిఈఓ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు శుద్ధజల యంత్రం అందజేత.



**ఉదయం విలేకరి, బీర్ పూర్, నవంబర్ 6 :**
బీర్ పూర్ మండలంలోని రేకులపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు బుధవారం తుంగూరు గ్రామానికి చెందిన ఓగుల అజయ్ శుద్ధజల యంత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అజయ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిరూప నాగభూషణం, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సమీర్, పంచాయతీ కార్యదర్శి రాణి, అంగన్వాడీ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలి



**ఉదయం విలేకరి, రాయికల్, నవంబర్ 6 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, ఉపాధి,విద్య,రాజకీయ, కుల సర్వేను సిబ్బంది పకడ్బందీగా చేపట్టి సమయపాలన పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు.బుధవారం రాయికల్ పట్టణం, మండలంలోని 32 గ్రామాల్లో సమగ్ర ఇంటింటి సర్వే జరుగుతున్న సర్వేను పరిశీలించారు.ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల ను సందర్శించి స్టిక్కరింగ్ వేయాలని అన్నారు.రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి.. తగిన ప్రణాళికలు రూపొందించి అమలుచేయడమే ఈ సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మొత్తం 75 ప్రశ్నలతో ప్రతి కుటుంబానికీ చెందిన సమాచారాన్ని సేకరిస్తున్నారని తెలిపారు.ఈ ప్రక్రియ 3 వారాల పాటు నెలంతా కొనసాగనుందినీ వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాయ్యుం, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ.



**ఉదయం విలేకరి, ధర్మపురి, నవంబర్ 6:**
బుగ్గారం మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం పంపిణీ చేశారు. 25 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను, 30 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 7లక్షల 61వేల 5వందల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు,మండల నాయకులతో కలసి ప్రారంభించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఎల్ఓసి అందజేత



**ఉదయం విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 6 :**
మెట్ పల్లి మండలంలోని మెట్లచిట్టపూర్ గ్రామనికి చెందిన చిలివేరి శ్వేత అనే మహిళకు చికిత్స నిమిత్తం మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందజేశారు. అనంతరం చికిత్స నిమిత్తం విషయం తెలుపగానే సహకరించి ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,నాయకులు శేఖర్ రెడ్డి, పలువురు ఉన్నారు.

## మెట్పల్లిలో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు

-మహిళా మెడలోనుండి పుస్తెల తాడు చోరీ.



**ఉదయం విలేకరి, మెట్పల్లి, నవంబర్ 6 :**
మెట్ పల్లి పట్టణంలో పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు. తన కూతురికి అన్నం తినిపించే క్రమంలో మహిళపై దాడి చేసి పుస్తెలతాడు ఎత్తుకెళ్లారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం...మెట్ పల్లి పట్టణంలోని 12వ వార్డులో నివసిస్తున్న కందనవేణి వాణి అనే మహిళ ఆరుబయట తన కూతురికి అన్నం తినిపిస్తుంది. ఈ క్రమంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి మహిళపై దాడి చేశారు.ఆమె కేకలు వేయడంతో కిందకు తోసి అనంతరం మెడలోని మూడున్నర తులాల పుస్తెలతాడు, అరతులం నల్లపూసల గొలుసు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సి ఐ నిరంజన్ రెడ్డి అద్వర్యంలో ఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

-ఇంచార్జి కమిషనర్ ఆర్వీ కర్ణన్.



**ఉదయం విలేకరి, మల్యాల, నవంబర్ 6:**
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో పల్లె దవాఖానను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ఇన్చార్జి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంలో సిబ్బందితో మాట్లాడుతూ గ్రామస్తులకు అందిస్తున్న వైద్య సేవలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసిని చెక్ చేసి మందుల యొక్క వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన మందులు సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధు సుధన్, డిఎంఓ, డిఆర్డిఓ రఘు వరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం ..రైతు ప్రభుత్వం..

-మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత



ఉదయం విలేకరి, రాయికల్, నవంబర్ 6 :

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణమాఫీ తో పాటు రైతుబంధు అందించి రైతు ప్రభుత్వంగా రైతుల్లో చిరస్థాయిలో నిలిచిపోయిందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత అన్నారు. బుధవారం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్రాన్ని పరిశీలించారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు ధాన్యం విక్రయించే సమయంలో ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వరికి మద్దతూ ధరతో పాటు బోనస్ కల్పిస్తాం అని పేర్కొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని రైతుల ఆశలపై నీళ్లు చల్లారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపెల్లి రాణి సాయికుమార్,రాయికల్ పట్టణ అధ్యక్షుడు అనిల్,బిఆర్ఎస్ నాయకులు నారాయణ గౌడ్,రాజేందర్ గౌడ్,కొల్లూరి వేణు,రొట్టె శ్రీను,రుక్కు,శ్రీనివాస్ గౌడ్,మండల సమన్వయ కమిటీ సభ్యులు బర్కం మల్లేష్,కంటే గంగారాం,కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,సాయి కుమార్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ఉదయం విలేకరి ఎండపల్లి నవంబర్ 06

ఎండపల్లి మండలంలోని చర్లపల్లి, గుల్లకోట, రాజారాంపల్లి ,గ్రామాలలో ఐకెపి సెంటర్ల ఆధ్వర్యంలో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించినారు . ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని అదే సమయంలో రైతులకు కావల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే ధాన్యం తూకంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు కూడా కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గూడ రాంరెడ్డి,డైరెక్టర్లు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మద్దుల గోపాల్ రెడ్డి,రామ్మోహన్ రావు, పుదారి రమేష్ ,గాజుల విజయ్ గౌడ్ ,గెల్లు శ్రీనివాస్ యాదవ్ , సోమిశెట్టి రమేష్, గాజుల లక్ష్మన్, గెల్లు చంద్రశేఖర్, గాండ్ల చంద్రమౌళి, సంఘ రమేష్ యాదవ్, గొల్ల తిరుపతి, మాచర్ల సంజీవ్, ఏపీఎం చంద్రకళ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై సీనియర్ సిటిజన్స్ కు అవగాహన

ఉదయం విలేకరి, జగిత్యాల, నవంబర్ 6:

పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా రెట్టింపుగా పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టడంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ సెల్ పనిచేస్తుందని, సైబర్ మోసాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ జాగృత్ లో భాగంగా బుధవారం సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ వారు ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ మరియు ఇంటర్నెట్ టెక్నాలజీ బాగా పెరిగిపోయి ప్రతి ఒక్కరికి అందుబాటులో స్మార్ట్ మొబైల్స్ అలాగే ఇంటర్నెట్ అలాగే ఐ పాడ్స్ అందుబాటులో ఉంటున్నాయి. నగదు బదిలీలు బ్యాంకింగ్ వ్యవహారాల కోసం ప్రతి ఒక్క వినియోగదారుడు కూడా ఇంటర్నెట్ పై ఆధారపడినారు. ప్రతిరోజు చాలా లావాదేవీలను వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్ల ద్వారా సీనియర్ సిటిజన్స్ కూడా సైబర్ మోసగాళ్ల బారినపడి ఆర్థికంగా నష్టపోతున్నారని, ఎవరు కూడా సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో బుధవారం సీనియర్ సిటిజన్స్ కోసం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫేస్బుక్, వాట్సప్, స్కైప్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ (ఎక్స్ ) ఇలా అనేక సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలకు మెసేజ్ లు పంపిస్తూ ఫోన్ చేస్తూ బహుమతులు వచ్చాయి, మంచి ఆఫర్స్ ఉన్నాయి, సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ స్కీములు ఉన్నాయి, ఇన్సూరెన్స్ స్కీములు ఉన్నాయి, ప్రమాదం జరిగినది, హాస్పటల్ లో డబ్బు కట్టాలి, ఆధార్ అప్డేట్ చేయాలి, బ్యాంక్ కు ఫోన్ నంబర్ లింక్ చేయాలి అంటూ ఇలా సామాజిక మాధ్యమాల ద్వారా లేదా మొబైల్ ఫోన్కు ఎస్ఎంఎస్ ద్వారా లేదా బ్లూ లింకు ద్వారా సమాచారాన్ని చేరవేసి మీ వ్యక్తిగత వివరాలను అందులో నమోదు చేయమంటారు అలాగే బ్యాంక్ అకౌంట్ వివరాలు ఓటిపి వివరాలను చెప్పమంటారు ఎవరు కూడా అలాంటి సందేశాలను నమ్మి వ్యక్తిగత వివరాలను అపరిచితులకు ఇవ్వవద్దని తెలిపారు.

మీకు ఫలానా కంపెనీ ద్వారా బహుమతి వచ్చింది ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాలి అని బురిడీ కొట్టిస్తారు, మీకు తెలిసిన వారి సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్ చేసి మెసేజ్ లు పెడుతూ హాస్పిటల్ ఖర్చులు ఉన్నాయి ప్రమాదం జరిగింది అర్జెంటుగా డబ్బులు కావాలని మోసం చేస్తారు ఇలాంటి మెసేజ్లకు స్పందించి ఎవరు కూడా డబ్బులు పంపించవద్దు దానిలో నిజానిజాలు ముందుగా తెలుసుకోవాలి అన్నారు, మీ బ్యాంక్ అకౌంట్ లేదా ఏటీఎం లేదా క్రెడిట్ కార్డు అప్డేట్ చేయాల్సి ఉంది అని ఓటిపి వస్తుంది అని తెలిపి ఓటిపి వివరాలు తెలుసుకొని మోసాలు చేసి ఆర్థిక నష్టాలు చేస్తారు. ఆధార్ కార్డును బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం చేయాలని మోసాలకు పాల్పడతారు. మీ పిల్లలు, బంధువులు డ్రగ్స్ కేసులో, పాస్ ఫోర్ట్ కేసులో ఇరుక్కున్నారు మేము ముంబై, ఢిల్లీ పోలీసును మాట్లాడుతున్నాము అని తెలిపి వాళ్ళని కేసు నుండి కాపాడాలంటే మీరు కొంత డబ్బు చెల్లిస్తే వారిని కేసులో లేకుండా చూస్తామని భయపెట్టి డబ్బులు వసూలు చేస్తారు ఇలాంటి వాటిని అసలు నమ్మవద్దు. మీరు పలానా వస్తువు కొన్నందుకు మీకు బహుమతి వచ్చింది ఆ బహుమతి అమౌంట్ మీరు అకౌంట్లో క్రెడిట్ చేసుకోవాలంటే మేము పంపే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు మీ అకౌంట్లో క్రెడిట్ చేసుకోవచ్చు అని ఫోన్ ద్వారా తెలుపుతారు అలాంటివి అసలు నమ్మవద్దు. అపరిచితులు వీడియో కాల్ చేసినప్పుడు తెలియకుండా వీడియో కాల్ అటెండ్ చేయవద్దు ఆ వీడియో కాల్ వెనకాల నగ్నంగా ఉండే స్త్రీ ఉండి మిమ్మల్ని బ్లాక్మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసే అవకాశం ఉందన్నారు. ఎవరైనా సైబర్ మోసాల బారిన పడినట్లు గుర్తిస్తే గుర్తించిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు, పిర్యాదు చేస్తే అకౌంట్ ఫ్రీజ్ చేసి మీ డబ్బు ఇప్పించే అవకాశం ఉంటుందన్నారు.

# ఐకెపి సెంటర్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్



ఉదయం బుగ్గారం.. నవంబర్ 6

బుగ్గారం మండలంలోని చిన్నాపూర్, బుగ్గారం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. తదనంతరం ఎంపీడీవో కార్యాలయంలో 25,2516 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన విప్ అడ్లూరి.



ఉదయం, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 6.

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవపేట్, గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బం ది లేకుండా, నిబంధనలకు అనుగు ణంగా దాన్యం కొనుగోలు చేయాల ని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం.

-మహిళ పోలీసు స్టేషన్ / షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ శ్రీలత.

ఉదయం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 6

మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన లేదా మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని మహిళ పోలీసు స్టేషన్ / షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు. కరీంనగర్ కమీషనరేట్ లో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు. షీటీమ్స్ ద్వారా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమాల్లో మహిళలు, సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712670759 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని



వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు..జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబర్ మాసంలో అందిన ఫిర్యాదులలో , 5 క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 11 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని ఇన్స్పెక్టర్ తెలిపారు. వివిధ స్కూల్లో,కాలేజీలలో,పబ్లిక్ ప్రదేశాలలో, హుజురాబాద్, కరీంనగర్ పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థినులకు ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో షీ టీమ్ స్టాల్ ఏర్పాటు చేసి దాదాపు 5000 విద్యార్థినులకు అవగాహనా కల్పించామన్నారు. 65 హాట్స్పాట్ నిఘావుంచాగా 5 పోకిరిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు తెలంగాణ పోలీసు వారిచే జారీ చేయబడిన టీ సేఫ్ ఆప్ వినయోగించుకోవాలని, మీ ప్రయాణంలో భరోసా ఇస్తుంది అని తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



ఉదయం ప్రతినిధి, కోరుట్ల, నవంబర్,06

కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, కోరుట్ల మండలానికి సంబంధించిన 4,605,336/- నలపైఆరు లక్షల ఐదువేల మూడు వందల ముప్పై ఆరు రూపాయల విలువ గల 46 కల్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు దరిశెట్టి రాజేష్, కల్లూరు మాజీ సర్పంచ్ అంజయ్య, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్స్ నియమ నిబంధనల రూపకల్పన కమిటీ సమావేశం



హైదరాబాద్:నవంబర్6

అక్రెడిటేషన్స్ నియమ, నిబంధనల రూపకల్పన నిమిత్తం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన సీనియర్ పాత్రికేయుల కమిటీ రెండో సమావేశం ఇవ్వాళ మసాబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ ఎస్.హరిష్, సీనియర్ పాత్రికేయులు కె. శ్రీనివాస్, ఆమెర్ అలీ ఖాన్, ఆర్.రవికాంత్ రెడ్డి, సీనియర్ ఫోటో జర్నలిస్ట్ హరి, సమాచార శాఖ ఇంచార్జి డైరెక్టర్ జగన్ లు పాల్గొని అక్రెడిటేషన్స్ కొత్త నియమ, నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించారు.

# ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరిగే విధంగా చూడాలి

-మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తాం

-జిల్లాలో పర్యటించిన ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్.

ఉదయం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 6

ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా కొనుగోళ్లు సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం గంగాధర మండలం మధురానగర్ లో ఐ.కి.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, సెంటర్లలో వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యాన్ని వేగవంతం చేయాలని అలసత్వం



వహించరాదని అధికారులకు ఆదేశించారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్రాన్స్పోర్ట్ చేయాలని అధికారులకు ఆదేశించారు కమిషనర్ ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో పూర్వ అధ్యాపకులకు ఆత్మీయ వీడుకోలు

-పదకొండు సంవత్సరాలు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులకు ఘనంగా సన్మానం .....

ఉదయం విలేఖరి చిగురుమామిడి నవంబర్ 6

చిగురుమామిడి మండలం చిన్నములుకనూర్ గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో గత పదకొండు సంవత్సరాలుగా విద్యాబుద్ధులు నేర్పి బదిలీల పై వెళ్ళిన అధ్యాపక బృందానికి ఘనంగా వీడుకోలు సన్మానం విద్యార్థులు మరియు ప్రస్తుత అధ్యాపక బృందం ఆద్వర్యం లో జరిగింది .... బదిలీల పై వెళ్ళిన అధ్యాపకులను ఆహ్వానిస్తూ వారిపై పూల వర్షం కురిపించారు విద్యార్థులు..... సంప్రదాయంగా ప్రస్తుత ప్రిన్సిపాల్ కౌర్ గత అధ్యాపకబృందాన్ని సాదరంగా స్కూల్ లో కి ఆహ్వానించారు.... విద్యార్థులు తమకు ఇన్ని సంవత్సరాలు చదువు చెప్పి బదిలీలపై వెళ్ళిన అధ్యాపకులను చూసిన వాళ్ల సంతోషానికి అవదులు లేకుండా పోయాయి , ఆనందం తో కేరింతలు వేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ... గత అధ్యాపక బృందం మమ్మల్ని గురువులలగా కాకుండా తల్లిదండ్రుల లాగ చూస్కున్నారు అని తమకు ఎన్నో విద్యాబుద్ధులు నేర్పి జ్ఞానం ,సత్ప్ర వర్తన, మంచి నడవడిక నేర్పినారని వారు బదిలీల పై వెళ్ళడం మాకెంతో భాదగా ఉంది అని కన్నీటి పర్యంతం అయినారు..... ఇలాంటి గురువులు మాకు చదువు చెప్పడం మా పూర్వ జన్మ సుకృతం అని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులతో వారికి ఉన్న తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ....ఈ కార్యక్రమం లో అధ్యాపకుడు సుమన్ కుమార్ మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరాలుగా మాకు ఈ స్కూల్ ఇల్లుని పిల్లల్ని మారిపోయేలా చేసింది



అని ఈ మండల విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు, మీడియా మిత్రులు, ఎంతగానో సహాయ సహకారాలు అందించారని వారందరికీ కృతజ్ఞతలు చెప్తూ ఈ స్కూల్ నుండి ఎన్నో రాష్ట్ర స్థాయి అవార్డులు ఉత్తమ మరియు వంద శాతం ఫలితాలు సాధించామని, చాల మంది విద్యార్థులు ఇప్పుడు మంచి మంచి హోదాలలో ఉన్నారని , మంచి కళాశాలలో మంచి యునివర్సిటీ లలో చదువుతూ, కొందరు మంచి ఉద్యోగాలు సైతం చేస్తున్నారని, ఇదంతా జరగడానికి ఈ మండల ప్రజల సహాయం ఎంతో ఉంది అని వారు గుర్తు చేశారు, ప్రిన్సిపాల్ కౌర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అన్నాక బదిలీలు సహజం అని, గత ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు ..... ఈ కార్యక్రమం లో విద్యార్థులు, మరియు అధ్యాపక బృందం, పాల్గొన్నారు ప్రిన్సిపాల్ కౌర్ అధ్యక్షత వహించారు.

# స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేసి వృత్తిని కాపాడుటకు చర్యలు తీసుకోవాలి

-తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఉ పాధ్యక్షులు ముత్తోజు శ్రీనివాస్

ఉదయం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 6



నగరంలోని ప్రెస్భవన్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆకాశాన్నంటుతున్న బంగారం ధర, పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న కార్పొరేట్ జువెల్లరీలతో వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న స్వర్ణకారులకు పనులు సన్నగిల్లడంతో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉండడానికి ఇల్లులేక, పిల్లలను చదవించలేక, పూటగడవక, మానసికంగా కృంగిపోతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో దాదాపు 200 మంది వరకు స్వర్ణకారులు బలవన్మరణాలకు పాల్పడ్డారని తెలిపారు. త్వరలో మావృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. అలాగే జరిగితే మరెందరో స్వర్ణకారులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసిన విధంగా తెలంగాణాలో కూడా స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు. చేసి నిధులు మంజూరు చేసి స్వర్ణకార వృత్తిని కాపాడగలరని కోరారు. కనీసం పెళ్లికి వినియోగించే పుస్తె, మట్టెలయిన స్వర్ణకారుల వద్ద చేయించుకునేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలని కోరుతున్నాం. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు 5 వేల పింఛన్, ఇల్లు లేని వారికి పక్కా ఇండ్లు, సబ్సిడీ రుణాలు అందించి మమ్ములను ఆదుకోగలరని కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కదార్ల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి కట్ట జగన్, పట్టణ అధ్యక్షులు రావుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కదార్ల చంద్రశేఖర్, వెగ్గలం రామకృష్ణ, రాష్ట్ర నాయకులు కట్ట రాజబ్రహ్మం, ముత్తోజు మహేశ్, జిల్లా కోషాదికారి కదార్ల శ్రీనివాస్ జిల్లా, పట్టణ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

PRINTED, PUBLISHED AND OWNED BY MOHAMMED IMRAN, PRINTED AT RIMSHA PRINTERS, ALUGUNOOR(V),TiMMAPOOR(M), KARIMNAGAR DISTRICT, TELANGANA "PUBLISHED FORM,HNO.5-2-107,OSMANPURA, JAGITYALA DISTRICT, JAGITYALA, TELANGANA -RNI NO.APTEL/2011/39782 PH.NO :- 9848999998